క్లుప్తంగా...

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

ఉప్పల్: ఉప్పల్ పారిశ్రామిక వాడలోని శ్రీకృష్ణ ఫార్మా ఫీడర్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎల్‌ఎస్ కాలనీ, శ్రీశ్రీనగర్ కాలనీ, ఉప్పల్ ఐడీఏ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. 11కేవీ నవ భారత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉప్పల్ పారిశ్రామికవాడ తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని ఏఈ కిరణ్ కుమార్ తెలిపారు.

అనుమతి లేని కటౌట్లకు జరిమానా

బోడుప్పల్: బోనాల ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలు, కటౌట్లు, బ్యానర్స్ ఏర్పాటు చేసినందుకు వివిధ రాజకీయ పార్టీలకు శనివారం కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన బోడుప్పల్‌లో మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు రూ.50 వేలు, కాంగ్రెస్‌కు రూ.50 వేలు, బీజేపీకి రూ.5వేలు, ఇతరులకు రూ.వెయ్యి జరిమానా విధించినట్లు వెల్లడించారు. ఇకపై ఎవరూ అనుమతి లేకుండా ఇష్టానుసారం ఫ్లెక్సీలు, కటౌట్లు, బ్యానర్స్, పోస్టర్స్ ఏర్పాటు చేసి నగర ప్రజలకు అసౌకర్యం కలిగించవద్దని అన్నారు. ప్లాస్టిక్ బ్యానర్స్ వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు.





2 గంటలు.. తిప్పలు..

రాష్ట్ర ప్రభుత్వం పంపిన ఆర్టీసీ బిల్లుపై గవర్నర్ వెంటనే సంతకం చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికులు చేపట్టిన 2 గంటల బస్సుల బంద్‌తో శనివారం ఉదయం విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం 6 గంటల నుంచి 8గంటల వరకు కార్మికులు బస్సులను బంద్ చేయడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారు. ఇంకా కొంత మంది ఆర్టీసీ బస్సులు ప్రారంభించే వరకు ఎదురుచూశారు. బంద్ అనంతరం ఆర్టీసీ బస్సులు రోడ్డుపైకి రావడంతో కిక్కిరిసి ప్రయాణించారు.

ఉచితంగా కేన్సర్ నిర్ధారణ పరీక్షలు



నాచారం ఈఎస్ఐ ఆస్పత్రిలో ఉచిత కేన్సర్ నిర్ధారణ పరీక్షలు

మల్లాపూర్: బంజారాహిల్స్ రోటరీ క్లబ్, గ్లోబల్ విజర్డ్, ఎంఎన్‌జే కేన్సర్ ఆస్పత్రి సౌజన్యంతో ఆదివారం నాచారం ఈఎస్ఐ ఆస్పత్రిలో ఉచిత కేన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కమల మట్లాడుతూ.. ఈఎస్ఐ కార్మికులకు కేన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయడం కోసం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ప్రాజెక్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ అనిత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 2 లక్షల మందికి పైగా ఉచిత కేన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించామన్నారు. ప్రాజెక్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనిల్ కుమార్, తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్, గైనకాలజీ డాక్టర్ సావిత్రి, సర్జికల్ డాక్టర్ రమేష్, గీత, మధుసూదన్, ఆర్ఎంవో రజ్వంత్, స్వేత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు



బేతి సుభాష్‌రెడ్డికి ఫొటోను అందజేస్తున్న కాటిపల్లి రవీందర్‌రెడ్డి

మల్లాపూర్: ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి జన్మదిన వేడుకలను మల్లాపూర్ వీఎస్ఆర్ గార్డెన్స్‌లో శనివారం నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల నాయకుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. నాచారం సాధన దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, శాంతి సాయిజెన్‌శేఖర్, ప్రభుదాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గద్దం రవికుమార్, కాటిపల్లి రవీందర్‌రెడ్డి, ఎంఏ.ముజీబ్, జొండ్ల ప్రభాకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు బేతి స్వప్నరెడ్డి, దన్‌పాల్‌రెడ్డి, పావనీరెడ్డి, టీం బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బేతి సుమంత్‌రెడ్డి, సాధన దివ్యాంగుల పాఠశాల సెక్రటరీ మధుసూదన్‌రెడ్డి, కళాసిల్క్ నిర్వాహకులు జైన్ వికాస్, సీనియర్ బీఆర్ఎస్ నేతలు, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



సాధన దివ్యాంగుల పాఠశాలలో జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

అసెంబ్లీలో ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

హబ్సిగూడ: ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం అసెంబ్లీలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర శాసనసభ్యుల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలు సమస్యలను స్పీకర్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేశారు.

పోస్టర్ ఆవిష్కరణ

అల్వాల్: నేరేడ్‌మెట్‌లోని స్వాగత్ ఫంక్షన్ హాల్‌లో శనివారం భారత్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏది దేశభక్తి- ఎవరిది దేశభక్తి అనే అంశంపై నిర్వహించనున్న కార్యక్రమం పోస్టర్‌ను శనివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు చేతులమీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమానికి భారత్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కే.ఉపేందర్ హాజరుకానున్నారు. క్రైస్తవ నాయకులు షేర్ల అనీల్, రత్నం లింగాల, రాఘవ, బాలమణి, కరంచంద్, సతీష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

వినతి



అల్వాల్: అల్వాల్ సర్కిల్‌లోని సిటిజన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శనివారం అల్వాల్ సర్కిల్ ఉపకమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు. కాలనీలో ఉన్న పార్కు అభివృద్ధి చేయాలని, పార్కులో వాకింగ్ ట్రాక్‌పై టైల్స్ వేయాలని, పిల్లల కోసం ఆట వస్తువులను సమకూర్చాలని వినతి పత్రం అందజేశారు. సిల్వరాజు, రామ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులు ఓటును వినియోగించుకోవాలి



సాయినగర్‌లో ఓటరు నమోదు పత్రాలు స్వీకరిస్తున్న జిల్లా అధ్యక్షుడు హరీష్‌రెడ్డి

గౌతంనగర్: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు హరీష్‌రెడ్డి అన్నారు. శనివారం రెండవ రోజు డివిజన్ పరిధిలోని సాయినగర్ చౌరస్తాలో బీజేపీ సీనియర్ నేత జీకే హన్మంతరావు ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన హాజరై అర్హులైన యువతి, యువకులకు ఓటరు నమోదు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అల్వాల్ లోతుకుంటలో ఆకట్టుకున్న ఎగ్జిబిషన్




అల్వాల్: అల్వాల్ లోతుకుంటలో ఇటీవల ఏర్పాటు చేసిన టీఎస్ఆర్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంటోంది. ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ ఉంటుందని నిర్వాహకులు నారాయణ తెలిపారు. ఈఫిల్ టవర్ సందర్శకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అన్నారు. జాయింట్ వీల్, సోలాంబ డ్రాగన్ బౌన్సర్, కొలంబస్ మెరిగో రౌండ్ జూవెలర్ స్టాల్స్, రెడీమేడ్ స్టాల్స్, టాయిస్ స్టాల్స్, డ్రైఫ్రూట్స్ స్టాల్స్, షాపింగ్ మాల్, చిల్డ్రన్స్, ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ తదితర వాటని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అవకాశాన్ని అల్వాల్, లోతుకుంట, మచ్చబొల్లారం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



ఉప్పల్: ఉప్పల్ కేంద్రీయ విద్యాలయం-2ను రాచకొండ మల్కాజిగిరి షీటీం బృందం శనివారం సందర్శించింది. విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. పలు సున్నితమైన కేసుల గురించి విద్యార్థులకు వివరించి అప్రమత్తం చేశారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో పోలీసుల పాత్ర, అనుకోని ఘటనలు ఎదురైతే తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. ఎలాంటి అనుమానం వచ్చినా 100కు సమాచారం అందించాలన్నారు. రాచకొండ షీటీం ఫోన్ నంబర్: 8712662111, హెల్ప్ లైన్ నంబర్ 8712662662ను విద్యార్థులకు అందజేశారు. ప్రిన్సిపల్ ఏఏ ఇబ్రాయిల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మవారి కల్యాణంలో మేయర్



బోడుప్పల్: గ్రీన్ సిటీ కాలనీలోని శ్రీనల్ల పోచమ్మ అమ్మవారి కల్యాణాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, బోడుప్పల్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి హాజరై పూజల్లో పాల్గొన్నారు. కాలనీ అధ్యక్షుడు చామల భిక్షంరెడ్డి, గౌరవ అధ్యక్షుడు చిన్నం బీరప్ప కురమ, దేవాదాయ కమిటీ చైర్మన్ వాకిటి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ కోయాగుర నారాయణగౌడ్, ఉపాధ్యక్షుడు పడకండి నర్సింహచారి, కోశాధికారి రేగు శేఖర్, కార్యవర్గ సభ్యులు కాసర్ల రామాంజనేయులు, బోడ మల్లేశం పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళం



గౌతంనగర్: ఇటీవల రాష్ట్ర వాప్తంగా కురిసిన భారీ వర్షాల కారణంగా పెద్దఎత్తున వరదతో ఇబ్బందులు పడ్డ బాధితులకు తనంతు సహాయంగా తెలంగాణ రాష్ట్ర సోలార్ ఎనర్జీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.2 లక్షలను విరాళంగా టీఎస్ రెడ్కో చైర్మన్ వై.సతీష్‌రెడ్డికి అందజేశారు. సోలార్ అసోషియేషన్ అధ్యక్షులు బుర్ర అశోక్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తాటిపాముల హరిబాబు, ఉపాధ్యక్షులు తోట ప్రసాద్, ఎనుగుల బాబునాయుడు, గణేష్, శ్రీకాంత్, విద్యాప్రసాద్‌రావు ఉన్నారు.

దేవాలయంలో చోరీ

మల్కాజిగిరి: దేవాలయంలో చోరీ జరిగిన ఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం .. గౌతంనగర్ రైల్వే ట్రాక్ సమీపంలోని దుర్గాభవానీ మాతా దేవాలయం ఉంది. 5వ తేదీ ఉదయం దేవాలయానికి వచ్చిన క్లర్క్ తలుపులు తెరిచి ఉండటం గమనించాడు. దేవాలయం కమిటీ అధ్యక్షుడు పూజారి వెంకటరమణకు సమాచారం అందించాడు. దేవాలయంలోని హుండీలు కూడా పగులగొట్టారని హుండీలోని కానుకలతో పాటు ఆలయంలోని 18 తులాల బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, రూ.70 వేల నగదు పోయినట్లుగా ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

విద్యార్థులు సేవాగుణాన్ని అలవర్చుకోవాలి



బోడుప్పల్: విద్యార్థి దశ నుంచే విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని విద్యాజ్యోతి ఉన్నత పాఠశాల డైరెక్టర్ శ్రావణ్‌కుమార్ రెడ్డి అన్నారు. చెంగిచర్ల విద్యాజ్యోతి ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన బోనాలు, స్నేహితుల దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సోదర భావంతో మెలగాలన్నారు. ఇటీవల భారీ వర్షాలకు దెబ్బతిన్న భూపాలపల్లి జిల్లా మోరంచపల్లి గ్రామ ప్రజలకు మేం సైతం అంటూ విద్యార్థులు బియ్యం అందజేశారు. డైరెక్టర్ అనిల్ అయ్యంగార్, ప్రిన్సిపాల్ నీలిమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నకిలీలపై సమాచారం ఇవ్వండి

సాక్షి, సిటీబ్యూరో: ప్రముఖ వాటర్ ట్యాన్స్ తయారీ సంస్థ సింటెక్స్ బిఎపిఎల్ బ్రాండ్ పేరిట నకిలీ ఉత్పత్తులను విక్రయిస్తున్న నేపథ్యంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని నకిలీలపై తమకు సమాచారం అందించాలని తయారీ సంస్థ వెల్‌స్పన్ వరల్డ్ ప్రతినిధులు కోరారు. తాజాగా మేడ్చల్ పరిధిలో సింటెక్స్ లేబుల్ అతికించి విక్రయిస్తున్న నకిలీ ఉత్పత్తులను మేడ్చల్ పోలీసుల సహకారంతో దాడి చేసి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నకిలీలపై తమ ఈమెయిల్ చిరునామాకు సమాచారం అందించాలని కోరారు. counterfeit.alert@sintex.co.in

విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

మల్లాపూర్: విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని నాచారం సుప్రభాత్ మోడల్ హైస్కూల్ అకాడమీ డైరెక్టర్ సంపత్‌రెడ్డి అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు బ్యాడ్జీలను అందజేసి ప్రమాణం చేయించారు. విద్యార్థులు విధులను అంకిత భావంతో నిర్వహించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టున్నాయి.



అల్వాల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ ఏసీపీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సయ్యద్ నయిదుద్దీన్ శనివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును మర్యాదపూర్వకంగా కలిశారు. -అల్వాల్

మౌలిక వసతుల కల్పనకు కృషి



కృష్ణానగర్ కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

అల్వాల్: మల్కాజిగిరి నియోజకవర్గంలోని అన్ని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శనివారం మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ కాలనీలో ఆయన స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా సమస్యలపై ఆరా తీశారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, మోటర్ ఎలక్ట్రికల్ స్తంభం తీసివేసి సిమెంట్ స్తంభాలు వేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కృష్ణానగర్‌లోని రేణుకా ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి రూ.2 లక్షలను ఆయన ఆర్థిక సహాయం అందజేస్తానని ఆలయ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు అశోక్, అరవింద్‌కుమార్, నవీన్, శేఖర్, సాయి, శ్రీశైలంయాదవ్, సంతోష్, దేవేందర్, షేక్‌గౌస్, అతిక్‌పాషా, జలమండలి అధికారి సాంబయ్య, డీఈ మహేష్, ఏఈ స్వాతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.